Regd No N. 44
M 3813

వి. వి. ప్ర. కం. ౧౮.

To Let

గోలకొండ పత్రిక

To Let

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక ౧౦౩౪౪౪

సంపుటము ౧౮ ● హైదరాబాదు దక్కను ● స్వభాను మాఘ బ. ౧ [౧౭-౨-౧౯౪౪] గురువారము ● సంచిక ౭౯

రష్యా రాజ్యాంగములో క్రొత్త మార్పు

సామ్రాజ్యతత్వ మారణాస్త్రము కావచ్చును

రష్యా ప్రభుత్వమువారు ... లో చేసిన రాజ్యాంగవ్యవస్థయందు మరొక క్రొత్తమార్పు చేసినారు. ఆ మార్పు ఏమనగా ఇప్పుడు రష్యా రాజ్యాంగమందు చేరియుండు ౧౬ ప్రజాస్వామిక రాష్ట్రములకును వాటివాటికి ఇష్టమువచ్చిన ... [illegible]

సామ్రాజ్య పరిస్థితులు ఈ విధముగ భంగము కలుగుటయేగాక ... [illegible]

[illegible]

విశాఖపట్నంపై బాంబులు

ఆదివారమునాడు ౬ ఫిబ్రవరిరాత్రి మరలవిశాఖపట్నం రేవుమీద బాంబులువేసిరి కాని తెలియరున్నా, చావలేదు దేనికిన్ని నష్టంకాలేదు కొన్ని పొలాలమీద కొన్నిబాంబులుపడి అచ్చట గుంటలుపడినవి అంతకుమించి నష్టం ఏమిన్ని లేదు అని ఏ. పి. వార్త తెలుపుచున్నది.

ఇకముందు హుండీ(?) కట్లు హైదరాబాదు రాష్ట్రములో చెల్లవనియు అవి కలవారు రెండు నెలలలోగా సర్కారీ ఖజానాలోనిచ్చి యిచ్చివేసి వాటికిబదులుగా "అక్టివ్ స్టాంపులను" తీసుకోవలెను అని ప్రభుత్వం శాసించినది.

యుద్ధరంగములో రష్యాసేనలు ... [illegible]

ఇటలీ

[illegible]

పసిఫిక్ సముద్ర ప్రదేశము

[illegible]

బర్మా

[illegible]

ఇతరములు

[illegible]

నరేంద్ర జీ గారు

[illegible]

రష్యాసంఘముతో జర్మనుసేనల చుట్టు బంధనము

[illegible]

ఇద్దరు కమ్యూనిస్టుల అరెస్టు

రుమాన్సి ఫిబ్రవరి ౫. — భారతదేశరక్షణ నిబంధనను ననుసరించి ఇద్దరు కమ్యూనిస్టులు అరెస్టు చేయబడినారు (ఆ.ప్రె.)

బార్దోలాయ్ గారికి సెక్యూరిటీ

గౌహతి, ఫిబ్రవరి ౫

పూర్వము అస్సాంలో కాంగ్రెసు మంత్రివర్గమునకు ప్రధానిగనుండిన గోపీనాథ్ బార్దోలాయ్ గారు ... [illegible] ... పోటు ఉన్నవి.

శ్రీశైలంలో సప్తాహము

శ్రీశైలములో సప్తాహమహోత్సవము ... మల్లికార్జునస్వామి ... [illegible] ... కర్నూల్ ... సంపదవలెను.

ని. రా. ఆం. మ. గ్రామకమిటీ ఎన్నికలు

[illegible]

గోలకొండపత్రిక

స్వభాను సం|| మాఘ బ ౧ గురువారము

రైల్వే రేట్లు

కష్టకాలములో ప్రజల కష్టాలుకలుగుట సహజము. యుద్ధము సాపించిననాటినుండి మన దేశములో పన్నులు ఎక్కువై పోయినవి. ప్రతిసంవత్సరము ఢిల్లిలో ఆయవ్యయపట్టీ సిద్ధము చేసారు. కోట్లకొలది ద్రవ్యం యుద్ధానికి కావలసి వస్తున్నందున కోట్లు ఎక్కువగా లభించుట కొరకే ఉపాయమున్నది. అదిపాత పన్ను హెచ్చించుటా కొత్తపన్నులు పరిశోధించి కనుగొని జనులపై మోపుట. అగ్గిపెట్టెల ధరలు పెరిగిపోయెను. పొగాకుపన్ను వచ్చెను. టప్పా రేట్లు పెరిగెను. రైలు రేట్లు సత్యాభివృద్ధిపొందెను. అధికలాభాల పన్నువచ్చెను. ఇట్టి వెన్నెన్నో ప్రకాశమానమయ్యెను. ఈసంవత్సరం బజెటులో ప్రిటిషిండియాకు నూరుకోట్ల రూపాయలకుపైగా లోటు రానున్నదట. దానిని పూరించేదానికి రైలు రేట్లు హెచ్చించుట ఒకమార్గమని ఆలోచించినారట. రూపాయికి నాల్గణాలో, రెండణాలో యెక్కువ చేయనున్నారట. దానితోపాటు రైళ్ళలో వీలైనమట్టుకు తక్కువగా ప్రయాణము చెయ్యండి అని పైకమిచ్చి ప్రకటనలు వేయుచున్నారు. ఈ వీలైనంతవరకు కల్లుసారాలకు, వత్రాగండి అనే ప్రచారమువలెనున్నది. ఒక ప్రక్క పైసెన్సు యిచ్చి కల్లుసారాలమ్మించుచు ఇంకొక ప్రక్కమితపాన ప్రచారంచేస్తే ఏమైనా లాభముంటుందా? కల్లుసారాలు త్రాగే ది తక్కువకాలేదుకాన ధరలు రెండంతలు చేస్తేనైనా వదలుకుంటారేమో అని ప్రభుత్వము త్రాగుబోతులపైదయదలచి ధరలు హెచ్చించుతూవచ్చినారు. కాని కల్లుత్రాగేది తక్కువైందా లేదు! ఇదిన్నీ అంతే. రేట్లు యెక్కువచేస్తే ప్రయాణాలు తక్కువౌతవంటారేమో? అది అబద్ధమని మేమంటాము. కూటికిలేని ప్రజలు వినోదాలకై రైలుప్రయాణము చేయరు. పైగా ఆత్మగౌరవము కల భారతీయులెవరున్నూ మూడవ తరగతిలో ప్రయాణము చేయజాలరు. కాని విధిలేక ఇదొక గ్రహచారమని భావించి ప్రయాణానికి పూనుకొంటున్నారు. మూడవ తరగతి ప్రయాణమంటే అదొక యమయాతన. ఖైదీలకు కూర్చుటకు విశాలంగా స్థలముంటుంది. రైళ్ళలో దబ్బిచ్చి నిలబడవలసివస్తుంది. పెక్కుఉప్పుడు ముష్టియుద్ధం చేయవలెను. ఎగిరేదానికికూడా ముష్టియుద్ధంతప్పదు. ఎక్కేవారికి ద్వారాలు చోటు దొరకనందున కిటికీలనుండి గురులఘువాలు వేయుచుందురు. ఇదంతా గార్డులు చూస్తూనే ఉంటారు. సిటీలూది పచ్చజండా ఊపుతూఉంటారు. రైలు కదులుతూనేఉంటుంది. జనుల ఆరోహావరోహణాలు జరుగుతునేఉంటవి. రైలు డబ్బాలలో ఊపిరాడేది కష్టం. టికెటులేనివారు పైన్లాను లకే ముందు టికెట్లు దొరకును. పైన్రాదు మీటర్ గేజి స్టేషను చూస్తే అవి బందెలదొడ్డివలె కనిపిస్తూవుండును. ఆకొద్దిస్థలములో హిమాలయ పర్వతం. బెంచు, దేశవిదేశ హెూటళ్ళు, పండ్లు, పాలు, తెంచీలు, మూటలు, రాత్రింతా జాగరణచేస్తు చీకటిలోని రైళ్ళ నిరీక్షించే బీదలగుంపులు, బీడీ సిగరెట్లముక్కలు, కసవు, దుమ్ము. ఉమ్మివేతలు, ఇంకెన్నియో అసహ్యాలు విశేషాలందుండుటకదా! ఇగిరూడవ తరగతి అవస్థ.

మధ్యరకము జనులు రెండవ తరగతిలోనైనా పోదామంటే వారందిరాలకు ముందునుండియే పెద్దలైనులోని రెండవ తరగతులు రిజర్వు అవుతూ ఉన్నవి. ఇవన్నీ గార్డులు రైల్వేపోలీసువారు, స్టేషన్ మాస్టర్లు చూస్తునేఉంటారు. సవరణ అగుటకు మూరుగా నావాటకి తీసికట్టు నాగ భట్టు అని ఉన్నమతి పోతున్నది. ఇట్టి రైళ్ళలో ప్రయాణాలే మూర్ఖులున్నూ వినోదాలకు చేయరు. వేలకొలది మంది శిక్షలు ఇక ప్రయాణం తప్పదు అని తలచినప్పుడు కష్టముతో బయలుదేరుతున్నారు. యుద్ధానంతరం ఎన్నోవిధములలో ఎమేమో వృద్ధిచేసి యీప్రపంచాన్ని సాక్షాత్తు వైకుంఠముగా చేసివేస్తారట. అందు రైల్వేలు చేసినవోలేవో? దీనిముచ్చటను మేము వినుటలేదు.

రైల్వే ప్రయాణములోని ఘోరాలనుగూర్చి మేము కేవలం తప్పుపట్టవలెననుద్దేశముతో వ్రాసినామని ఎవ్వరున్నూ అనజాలరు. ప్రత్యక్షప్రమాణానికి సాక్ష్యాలు కూడా కావలెనా? అయినాయీనాటిన్యాయశాస్త్రమట్టిదే కావున హిందువుకాక, ముస్లింకాక, దేశిక్రిస్తానుకాక ఆంగ్లోఇండియన్ నాయకులైన మిస్టర్ ఫ్రాంక్ ఆర్ ఆంతోనీ అనేవారిట్లన్నారు.

"రైల్వే రేట్లు హెచ్చింపజూడుట అన్యాయం. దానివల్ల ప్రయాణికుల సంఖ్య తగ్గదు. రైల్వేలకు ముఖ్యాదాయ మిచ్చే మూడవ తరగతి ప్రయాణికునికి చాలాకష్టంకలుగును. వినోదానికి మూడవతరగతి ప్రయాణం చేస్తారని అంటే అది అబద్ధం. పశువులవలె వీరిని కుక్కివేసి పశువులకంటె తక్కువగా వీరిని లెక్కపెట్టుతున్నారని గమనించినవారికి ఈ తరగతిలో ప్రయాణము చేసి మానవస్థితికన్న తక్కువస్థితికి లోబడిన వీరిదురదృష్టముపై కృప రాకమానదు. పైతరగతులలో ప్రయాణం చేసేవారున్నూ అవసరం పడితేనే తప్ప ప్రయాణముచేయరు."

బ్రిటిషిండియాలో ఏమేమగునో ఇందుమించు అవన్నియు దేశి సంస్థానాలలోకూడా అగును. కావున మనకున్నూ రైల్వేరేట్ల ఘాటు తగులవచ్చును. రేట్లు ఎక్కించినా డబ్బాలలో ఎందరిని కూర్చోబెట్టవలెనో అందరినిమాత్రమే కూర్చోబెట్టు ఏర్పాటుచేయగలరా? అది నమ్మకంలేదు. రేట్లు హెచ్చింపు కూడదు. ధరలన్ని తగ్గించుచున్నారు. రైల్వేరేట్లు కూడా తగ్గించవలెను. సౌకర్యాలను ఎక్కువగా చేయుమని కోరుటలేదు. మనుష్యులను పశువులనుగా చేయకుండా వారికి రైల్వే శాసనప్రకారమే తపాటిసౌకర్యాలిచ్చినవలెనో అదిమాత్రము ఇప్పించితే అవేపదివేలు, పది లక్షలు. కొత్తమార్గాలు పనిలేదు. ఉన్నమార్గాలు లాగుపడ్డ మహాప్రభో అన్నారట, పూర్వము ఒకాయన.

ఖమ్మం వార్తలు

(స్వ-వి-) ఇస్ఫందియార్ 30

ఖమ్మంమెట్టులో కంట్రోలయిన బియ్యమును హెచ్చుధరలకు అమ్మినదేరముగా ఈనెల విచారణలో కోట్టవారు మొలిశెట్టి రాజయ్యగారికి రూ౧౧౦లు (వీరిది తల్లంపాడు) చిలుకయ్యగారు ఖమ్మం అగ్గిపెట్టెలు హెచ్చుధరకు అమ్మినందులకు రూ౧౧౫, కందికొండ రోశయ్యగారికి రూ౧౦౦, సల్లాది రామకిష్టయ్యగారికి రూ౫౦లున్ను, హెచ్చుధాన్య మందుకొని తక్షణంతో తక్కువకొలిచినందులకుగాను పసుపర్తి వీరయ్యగారికి ఒకకొలయైనను రూ౫౦ లు జరిమానాయున్నూ విధింపబడినట్లు తెలియుచున్నది.

ఆంధ్ర మహాసభ గ్రామకమిటీ

౨౮ ఇస్ఫందియారు ఆదివారమున ఖమ్మంమెట్టుకు సుమారు నాల్గుమైళ్ళ దూరములో నున్న ముత్తగూడెం గ్రామకమిటీ శ్రీ ముల్లాప్రగడ కృష్ణమూర్తి గారి అధ్యక్షతక్రింద ఏర్పాటు చేయబడినది. ఖమ్మంతాలూకా కార్యదర్శి చిర్రావూరి లక్ష్మీనరసయ్యగారు మహాసభ వశయములను గ్రామకమిటీల అవసరమును సభ్యులకు వివరించిరి. అనంతరము యీక్రింది విధముగా ఎన్నికలు జరిగినవి.

అధ్యక్షులు వరదారెడ్డిగారు దేశముఖు
కార్యదర్శి ధర్మపురి రాజారాంగారు
సభ్యులు ౧ మహమ్మదు గౌసుగారు
౨ బోంగాని వెంకటులుగారు
౩ అనుముల మల్లయ్యగారు

ఎన్ భూపతిరెడ్డిగారి విముక్తి

ఓ. ఓ. అంగలపల్లి ౨౨-౪-౫౩

నేడు శ్రీ ఎన్ భూపతిరెడ్డిగారు తన స్వగ్రామమగు లక్ష్మీపురములో తన వ్యవసాయపశువులకు గాలికోగముచెల్ల డొక్కలలో పురుగులుపడిన, ప్రభుత్వవ్యవసాయ పశువైద్య సహాయముకేనందున తనకుతోచిన చికిత్స చేసుకొనచుండగా గరవనంబరుగల పోలీసు కానిస్టేబుల్ వచ్చి ౧౦ నిమిషాలలో మరాసిల ముంతజా సిరిసిల్లనుండి తెచ్చియిచ్చెను. అందులో ఇట్లున్నది.

"ఎన్ భూపతిరెడ్డిగారికి తెలియజేయునదేమనగా? మీపైగల ప్రభుత్వ దిగ్బంధనఆజ్ఞ తీసివేయబడినది"

శ్రీరెడ్డిగారు చాల చిక్కిపోయినారు. శ్రీవారి సైకిలుగూడ తుప్పుతిని మూలబడిపోయినది. కాలినడక ప్రయాణము సాగించెదరట.

సిరిసిల్లలో వ్యవసాయదారోగా పశువులడాక్టరు జాతిగా కానవచ్చుటలేదు. వ్యవసాయ పశువులు గాలిరోగాలవల్ల జాతిగా చిక్కిపోయినవి. వారిపైరుల రోగములనిలి తెల్లబడుచున్నవి. ఎరువులు కావలసియున్న ఎవరి దుంకుడును.

కార్పొరేషన్ గింజలు

తహసీల్దారుసాబుగారు కార్పొరేషన్ వారి జొన్నలు బియ్యము తెప్పించినారు. కాని అజొన్నలు పశువులకుకూడా పనికిరానివి. ఆపైనా కార్పొరేషను అమ్మించినారు, లేదు గనుక పాయసునగ్ సేస్లు అమ్మించినారు. ఇతరుల అంగళ్ళలో చెడుపదార్థములు న్యాయని గడబడచేసేటి హెల్తుడిపార్టుమెంటు, ఇప్పుడు మౌనము వహించినది. రూపాయలుపది సేరుఅమ్మినట్లు ఉత్తరువిస్తే వర్తకులేమిలేరు గింజలు నష్టము చేయగలరుగదా, కార్పొరేషన్ వారి గింజలు తిన్నట్లయితే ప్రజలు రోగాలబారినపడుదురని సందేహములేదు.

(మా స్కూలు)

మా తాలూకాకేంద్రానికి ఒకవస్తానియా మదరసా ఉన్నది. కృష్ణమాచార్యులుగారి ప్రణ్ణమూ అని ఆక్స్ జబార్ తెలంగికకూడా ఏర్పాట్లు కలిపోయినారు. ఇంతవరకూ బాగానేజరిగిది కాని దేశకమ్ముడా తెలుగు స్థానాన దరిని ప్రవేశించారు. ఓమాస్టరుమాత్రమే ఎన్నోమాలిగాడు కాదాపులు ఒకడుప్పుటుచరిపింపగలరో సదరు మొహతెమిం సాయిగారికి ఇంకా హెడ్మాస్టరున్న తరగతులు తెలుగి వాటామాస్టరుకొరకు వ్రాసిరేజారి పోయినారు. హెడ్మాస్టరు వరపోయి విడు సదరు తెలుగు కానిందరంట హెడ్మాస్టరుగారు ఏరూరాలేరు తెలుగుమాస్టరు అనలేరాలేరు. సదరు మొహతెమీంసాబుగారికి తెలుగు రిగోము అక్కర లేనట్లుంది. విద్యాశాఖాధ్యక్షులు వారి మొదలు అలకించి మా స్కూలుకు గెలిపించమంటిని తెలుగు మాస్టరును వేసి పాపంటిని పున్నవరనిని సారించుచు న్నాము.

స్పెయినురాజ్య తాటస్థ్యము

స్పెయిను రాజ్య ప్రభుత్వమువారు ఫిబ్రవరి రవతేదిన మాడ్రిడ్ నగరము ను జనరల్ ఫ్రాంకోగారి అధ్యక్షత క్రింద సమావేశమై ఆలోచించి ఇప్పుడు జరుగుచున్న యుద్ధములో ఎప్పటివలెనే తటస్థముగ నుండుటకు తీర్మానించినది.

రాజకీయ ఖైదీల నిర్బంధమునకు కేంద్రప్రభుత్వమే బాధ్యము

కరాచి, ఫిబ్రవరి ౫

సింధుప్రభుత్వపు హోంమంత్రియగు యం. హెచ్. గజ్దార్ గారు "యునైటెడ్ ప్రెస్" ప్రతినిధి అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చుచు రాజకీయ ఖైదీలను నిర్బంధములోనుంచు విధానమును నిర్ణయించునది ఇండియా ప్రభుత్వమువారే ననియు, అట్లు నిర్బంధములో నుంచుచున్నారను అపనిందను సింధుమంత్రివర్గముపై తోయుట నింద్యమని యు చెప్పిరి. ప్రజాప్రతినిధులనుండి ఏర్పాటైన మంత్రివర్గములు పనిచేయునిరాష్ట్రాలలోకూడకా గ్రెసు శాసనసభాసభ్యులను వదలుటకై ఎట్టిచర్యలనుగాని గైకొనియుండ లేదని. మూడు సంవత్సరనిరి ఇప్పుడు సింధురాష్ట్రములో ౫౨మంది రాజకీయఖైదీ ఖైదీలున్నారనియు వారందరు అంధముగా ఖైదులోను చినాకు కారణములు తెలుపుము, ఆ విధముగ ఊరకుండవలయును గాణము తెలుపవలసినదని వారలను కోరుచుట్టి నోటీసులు వారలకు కొద్దిరోజులలో జారీచేయబడునని యుకూడ హోంమంత్రిగారు చెప్పిరి.

కలకత్తాలో క్షామ మరణములు

కలకత్తానగరమందు ఈగడచిన జనవరి ౨౯వ తేదీలో అంతమగువారము ను కలకత్తా నగరమందు గతిలేని ౧రలు ౫౦మంది మరణించిరి. మలేరియా వల్ల ౫౦కు వి మరణించిరి. స్ఫోటకముచే ౧౫౩ మందియు, కలరాచే ౨౭ మంది మరణించిరి.

యుద్ధపు బందు సామ్రగిగల మోటారుపు ప్రేలుడు

లండన్, ఫిబ్రవరి ౬

సేనలయొక్కయు విమానశాఖ యొక్కయు మందు సామగులుండిన మోటారుబడ్డు ఇంగ్లాండులో ఉత్తరభాగమున ఒకచోట నింపబడుచుండగా అకస్మాత్తుగా ప్రేలి, నలుగురు సైనికులతోసహా ౧౫ మందిమాత్రులైరి. కనీసము ౩౦మంది గాయపడిరి, ఇంకను అనేకులు కనిపించుటలేదు. రైలుస్టేషను కూలినది. ఎన్నోయిండ్లు కొగులబడినవి. ఏటుచూచినను అర్ధమైలువరకు అంతయు నిర్మానుష్యమైనది.

నేషనల్ సేవింగ్ సర్టిఫికేటులను కొనుటకై నిర్బంధము

శాసనసభలో అధిక్షేపణ తీర్మానపు ప్రతిపాదనకై నోటీసు

క్రొత్తఢిల్లి, ఫిబ్రవరి ౫

కేంద్రశాసనసభయగు ఆసెంబ్లీ యొక్క సమావేశము రాబోవు సోమవారమునుండి జరుగగలదు. దానిలో మూడుఅధిక్షేపణతీర్మానములను ప్రతిపాదించదలచినట్లు తెలిపినారు.

అనేకజిల్లాలలోను, పట్టణములలోను, విశేషించి ఫీరోజుపూర్, కయాజిల్లాలలోను ఇండియా ప్రభుత్వమువారికై నేషనల్ సేవింగ్సు సర్టిఫికేటులను అమ్ముటలో మేజిస్ట్రేటులు తమ అధికారములను దుర్వినియోగము చేసి నిర్బంధపరచుచున్నారను విషయమును గురించి ముస్లింలీగుపార్టీకి చెందిన మౌల్వీఅబ్దుల్ ఘనీగారు తీర్మానమును ప్రతిపాదించదలచినారు. శ్రీమతి సరోజినీనాయుడుగారికి సర్వతోముఖవాక్స్వాతంత్ర్యము కల్పించవలెనను విషయమై శంభుదయాల్ మిశ్రగారు ప్రతిపాదించ దలచినారు.

ఒకరికొకరుఇచ్చి పుచ్చుకొనుపద్ధతి ఉండవలెనని కేంద్రశాసనసభవారు చేసినశాసనమునకు ఆస్ట్రేలియాజాతీయులకు చేసే గారిదినియోగించుట విరుద్ధమను అంశమునుగురించి ఇంకొకతీర్మానమును ప్రతిపాదించగలరు.

క్రిష్ణానిషాత్ హేర్ ఆయిల్

రిజిష్టరు నెం ౫౩౨.

KRISHNA NISHAT HAIR OIL

ఈ తైలము నుపయోగించిన మెదడునకు తృప్తి, కండ్లకు చలువ కలిగించి, నిద్రలేమి, వెండ్రుకలు రాలుట, ఇంద్రలుప్త [అనగా బట్టతల దుండు మొదలగు దుర్గుణములను పోగొట్టి వెండ్రుకలు మృదువుగను గుబ్బగను, ఆకర్షణీయముగా పెరుగుటకుపకరించును] ఈ తైలము ప్రత్యేకముగా బట్టతలయున్నవారు కూడా వాడినపక్షమున ఒక నెలలోపల వెండ్రుకలు ఆకర్షణీయముగావచ్చును ఈ తైల లేపనమున వయసుమించినవారుకూడ నవయవ్వనులవలె కనుపింతురు   వెల సీసా ౧కి రు 1-8-0

క్రిష్ణా అండ్ బ్రదర్సు ఈసామియాబజారు, హైదరాబాదు-దక్కను.

లెప్రసి క్యూర్ (రిజిష్టరు)

పదునైదుసంవత్సరముల సుదీర్ఘ అనుభవముచే తయారుచేయబడిన ఈ మందు కుష్టు రోగమునకు అమోఘమైనది. ... లక్ష్మి అండ్ కో (రిజిష్టర్డు) చర్మవ్యాధుల చికిత్సాలయము ... వెల Rs ...

బ్రాంచి 4059 మూసాఘాట్ బజారు సికింద్రాబాదు

☞ **ఇంద్రజాల మహేంద్రజాలము** ఈ గ్రంథములో యోగదృష్టి మంత్రశాస్త్రము భూతవైద్యము, యంత్రములు, గారడి, హస్తలాఘవం, పేక తమాషా, మనుష్యుని మాయముచేయుట, మామిడిచెట్టు పుట్టించుట, జీవసమాధి, శరీరంలేని తలమాట్లాడుట, గాలిలో మనుష్యుని నిల్పుట, మొదలగు వినోద విద్యలన్నియు దీనిచే నేర్చుకొనగలరు వెలరూ 4 Fortune FruitSpecialTalisman Rs 10

చమత్కార గణితం [అపూర్వము] ఇందులో విచిత్ర వినోద మనోగణితములు, చిక్కుప్రశ్నలు, యుక్తి లెక్కలు, తమాషా లెక్కలు కలవు.

* దీనిని చదివిన తెలివికలుగును వెల రు 1, వి పి గ పంపము ☞ పెన్సు మందు పంపండి పోస్టుఖర్చులు మీ పే భరించి వ పెనగు, పి. ఆర్. జనార్దన నాయుడు, ఒంగోలు. అనివార్యపేట.

భీతికొల్పు జబ్బును నిర్మూలముచేయుటకు

మలేరియా జాండు మలేరియా మిక్చర్

ట్రేడుమార్కు

ఉపయోగించుడు
దీనిని వాడుటచే
శీఘ్రకాలములో ఈవ్యాధి
సమూలముగా నివారణయగును
జాండుఫార్మసి వర్క్సు
లిమిటెడు - బొంబాయి

నైజాంరాష్ట్రపు ఏజంట్లు
డి జె పారిఖ్ అండుకో —సికింద్రాబాదు(దక్కన్)

స్వర్ణమాలినీ వసంతరసము.

జీర్ణజ్వరము,కఫజ్వరము,క్షయ,కఫముతో రక్తముపడుట,గర్భిణులకు కలుగుజ్వరము కఫము,దగ్గు, ఆయాసము, గుండెబరువు వీనినితగ్గించి గర్భస్థశిశువును పోషించును

వెలకు గరిసడు 1 తులం మందు రూ 12 వి జి

ప్రధానకార్యస్థానము-- చరకాశ్రమము ౯౫, అగ్రహారం - గుంటూరు

వరంగల్ జిల్లా ఏజంట్లు:—

సుభాను పేపర్‌వర్క్సు, రామన్నపేట, వరంగల్

పేజీలు 1168 **వస్తుగుణప్రకాశిక** వెల 5-0-0

ఆయుర్వేదభూషణ, శివస్వర పీటూరివారు జేవాశాస్త్రివిరచితము,సంస్కృత,ఆంధ్ర,ఆంగ్లములలో మూలికల పేర్లును, తెలంగాణ నామములు వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణాగుణములు, గొప్పఔషధయోగములు నవీనవైద్యక మతమునకనుసరించి గుణములకువివరింపబడినవి రు 5-0-0 మనీఆర్డరుపంపి షగ్గర పైలు స్వీకరించుడు వెలుపుకవలు చార్జీలు మీ పే ... సరస్వతీ పవర్ ప్రెస్ రాజమండ్రి ...

సరస్వతీ పాకెట్ డిక్షనరి

బజారులోనున్న ఈమాదిరి నిఘంటువులలో శ్రేష్ఠమైనది. సుమారు 17,000 ఇంగ్లీషు మాటలకు తెలుగర్థములు విపులముగా వ్రాయబడినవి ఇంగ్లీషు నేర్చుకొన్నవారికి సాధారణముగా పెద్దనిఘంటువుల అక్కర ఉండదు హైస్కూళ్లలో చదువు బాలబాలికలకు, ప్రయివేటుగా ఇంగ్లీషు నేర్చుకొనువారికి మిక్కిలి ఉపయోగకరము పాకెట్టుసైజు గ్లేజుకాగితాలు 665 పేజీలు గెట్టికాలికో వెల రు 1-౦-0

ఏ ఆర్ పి సేవకు పిఠాపురంయువరాజాగారి రాజీనామా

పిఠాపురం యువరాజాగారు ఈ క్రింది విధముగా తెలిపినారు —

"ప్రభుత్వము వారు నాయెడ వర్తించుకొన్న విధముపట్ల ఆగ్రహమును తెలుపుటకై నేను మద్రాసు ఏ ఆర్ పి,సేవనుండి విరమించుకొనినాను ప్రజలసహకారము చేయవలెనని పెద్దగాఘోషించుచునే, అధికారులు నావంటివారు ఆ సేవలో యుండుటకు శ్రద్ధవహించుటలేదు బ్రిటిషువారి పాలనాయంత్రముయొక్క అనుభవము నాకున్నది కావున నేనిపుడీరకమైన వారిని ఎక్కువగా ఆశ్చర్యపడుటలేదు రాము పాలకులమనియు మేము దాసులమనియు వారనుకొనుచున్నారు

(ఇండియన్ యక్స్ప్రెస్)

వాడండి

"సింప్లెక్సు" వస్తువులు

"చార్ మినార్" బ్రాండు

GENUINE DOUBLEBOILED SIMPLEX OIL MILLS Co. BOMBAY LINSEED OIL

అన్నిచోట్ల అమ్మబడును—
జీనైన్ డి బి లిన్సీడ్ ఆయిల్,ఎన్మేమల్ పాలిష్ పెయింట్లు, వర్నిష్, ఫినైల్ టర్పెంటైన్ మొదలగునవి

సోల్ ఏజంట్లు —

నేషనల్ ట్రేడింగ్ ఏజన్సీస్
61 జేమ్సుస్ట్రీటు, సికింద్రాబాదు
ఫోన్ నెం 1527

B N Publicity]

రఘునాథ్ మల్
బ్యాంకర్

ఆబిడ్సు హైదరాబాదు- దక్కన్

అన్నిరకముల బ్యాంకు వ్యవహారములు సరిసమగు పద్ధతులలో జరుపబడును.

బ్రాంచి —
జేమ్సుస్ట్రీటు సికింద్రాబాదు
... దక్కన్

ఎవా ! ...

సులభ నియమములకు, ఆరోగ్యకర సౌఖ్య జీవితమునకు, ఉత్తమ సంతానప్రాప్తికి మరియు సంసారసుఖమునకు మార్గము

"దాంపత్య వికాసము"

... లభ్యంగాగలదు ... వ్రాయండి! మదనమంజరీ ఫార్మసీ,

154, ... మద్రాసు

నూతన ఫిల్ముల రికార్డులు

పృథ్వీవల్లభ, రామరాజ్య, మొహబ్బత్, ఇషారా, సవాల్, సహారా, శకుంతల, తాన్‌సేన్ మొదలగు చిత్రముల రికార్డులు వచ్చియున్నవి — తొందరగా విచ్చేసి వినుడి

ఇవిగాక రేడియో గ్రామఫోనుల రిపేరు కూడా ... సంచేదులము ... యున్నాము

బి.జి. చిమల్గి

చార్మినార్ ... ఆబిడ్‌రోడ్డు-హైదరాబాదు
శాఖలు - కేసరి ... నిజాంషాహీరోడ్ ... గోలకొండ

గొప్ప తగ్గింపు.

కొద్ది నిలువ మరియు కొద్దిరోజులే యున్నవి

ఇంగ్లీషు	ప్రింటెడ్ లాన్	36"	రు 2/-	గజము నిఖరము ధర
"	" కాంబ్రిక్సు	36"	రు 2/4	" "
"	" హేక్ కార్డు	36"	రు 3/8	" "
"	" ఆర్గండి	36"	రు 4/10	" "
"	" వాయిల్	44"	రు 2/-	" "

మొత్తముప్రింటుచేయబడిన జార్జెట్ చీరెలు
6 గజములు   రు. 56-12-0 ప్రతిచీర నిఖరము ధర

మరియుఇతరఅన్నివస్తువులపైన కూడా నూటికి 12½వంతుతగ్గింపు చేయనైనది

తొందరగా కొని లాభము పొందండి

కేవల్‌రామ్సు

ది వైట్ షాప్
కింగ్సు వే,
సికింద్రాబాదు-దక్కన్

Khan andSons

ఆయుర్వేద ఔషధములు.

చరకాశ్రమము గుంటూరు

నమ్మకమైనవి, గుణవంతములైనవి దొరకును. 22 సం॥ అనుభవముగల పంటు ఖజ్జరీ ఔషధములు, భస్మములు,ఆసవారిష్టములు ,లేహ్యములు, తైలములు, చూర్ణములు వగయిరా సరసమైన ధరలకు లభించును అనేకులు ప్రశంసించి యున్నారు.

అన్నిచోట్ల ఏజంట్లు కావలయును

ప్రధాన కార్యాలయము —
చరకాశ్రమము 95,అగ్రహారం,గుంటూరు[యం. యస్.యం రైల్వే]

వరంగల్ జిల్లా ఏజంట్లు —

సుభాను పేపరువర్క్సు, రామన్న పేట, వరంగల్

నవలలు-నాటకములు-కథలు

నవల అనిన ఒకని జీవితమును రసవంతముగా వర్ణించునది. నాటక మనిన ఒకని జీవితమును చమత్కారముగా చూపించునది. కథ అనిన ఒకని జీవితమునందలి రమ్యమైన ఒక ఘట్టమునువిడమర్చి చెప్పునది. సరస్వతీగ్రంథమండలివారి 45 నవలలు, 11 నాటకములు, 25 కథల పుస్తకములు ఎంతయు పేరుగాంచినవి   సరస్వతీ పవర్ ప్రెస్ రాజమండ్రి.

---

23 సంవత్సరముల పరిశోధనా ఫలితము

అనేకవేలమంది రోగుల మేహ - కుష్టు - బొల్లి - సుఖ - చర్మ వ్యాధులను గ్యారంటీగా కుదిర్చి అఖండ ఖ్యాతినొందిన రెడ్డి అండు కో, వారితో మీ మీ రోగాదులను గురించి నేడే సలహాపొందుడు   ఇట్లు,

రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు)

బ్రాంచి —
3560 కింగ్సువే (కుష్టు, సుఖ, బొల్లి, చర్మరోగ చికిత్సానిపుణులు)
సికిందరాబాదు   గోపాలపురంపోస్టు, వయా తణుకు (తూర్పుగోదావరిజిల్లా)

నేటి ఉత్తమ నాటికలు వెల 1-0-0

నాటికల ఎంథాలజీ తెలుగులో ఇదే మొదటిది అన్నిపుస్తకాలయాలలో దొరకును.

సంపాదకులు - శ్రీపాద గోపాల కృష్ణమూర్తి, ఎం ఏ గారు

తెలుగులో నేటివరకూ వచ్చిన తొమ్మండుగురు ,రచయితల ఉత్తమనాటికల సంపుటము.

☞ వలయువారు పబ్లిషర్సు సరస్వతీ పవర్ ప్రెస్ రాజమండ్రి అని వ్రాయునేడి.

మలేరియా జ్వరమునకు
నమ్మకమైన ఉత్తమ ఔషధము

ఆల్ స్టోనిల్సు
(సప్తపర్ణవటి)

అన్ని రకముల మలేరియాకు, దాని తరువాత గల్గు దుర్గుణములకు, విడిచి విడిచి వచ్చు జ్వరములకు, విడువకుండా వచ్చు జ్వరములకు, సాటిలేని మందు దీనిలో సప్తపర్ణములు, నేలవేము, ముషిణిపట్ట మొదలగు ఘనఓషధులు కలిసి యున్నవి

వెల 12 మాత్రలుగల ఒక సీసా   రు 0-9 0
వైద్యులకు, డాక్టర్లకు మాత్రము 10తులములు(450)కు 8-8-0

ఉంఝాఫార్మసి

గాంధిరోడ్, అహమదాబాద్, బొంబాయి.
పూనాసిటీ మరియు ఉంఝా
బి ప్రాణజీవన్ వ్యాస్ అండుకో, సికింద్రాబాద్
నిజామాబాదు,వరంగలు

చందా వివరాలు
సంవత్సరమునకు చందా 6 హాలీ సిక్కా రూ॥
ఆరు నెలలకు „ 3-౧౦-౦ „
బ్రిటిషిండియాలో సంవత్సరానికి కల్దారు
విడి ప్రతిక ౦-౧-౩
పాత ప్రతిక వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక
Golkonda Patrika

Vol. 1౩ — No 76
Published on every Monday and Thursday· Hyderabad· Dn·

The only Popular Paper that reaches the masses in the Dominionns
BEST MEDIUM — FOR — ADVERTISEMENT

10 — 2 — 1944

హైకోర్టుకు కూడ అధికారము లేదు

భారతదేశరక్షణ నియమాలమీద

అలహాబాదు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఖేదము

అలహాబాదు, ఫిబ్రవరి ౭

ఇప్పుడు భారతదేశరక్షణనియమాలలో ౨౬వ నియమము ప్రకారము ఫరూఖాబాదు జైయిలులో నిర్బంధింపబడి యున్న విశ్వంభర్ దయాళ్ అను కాం గ్రెసువానిని తప్పువిచారణ మీద వారిని ఎందుకు నిర్బంధములో నుంచినారో విచారణ చేసి ఆట్టినిర్బంధము అన్యాయమైనచో వారిని వదలి పెట్టుటకు ఆజ్ఞ చేయువిషయమును నిర్ణయించుటకై వారిని విడుదల చేసి న్యాయస్థానమునకు తెచ్చి చూపవలెనని ఆజ్ఞ నడపవలెనని ఒక విజ్ఞప్తి అలహాబాదు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి గారివద్దకు పంపబడెను. దానినిగురించి విచారణ చేసిన ప్రధాన న్యాయమూర్తి గారు తీర్పు చెప్పుచు, "ఈ భారతదేశరక్షణనియమాలు మాకు శాఖ్యు చేయుటకు వీలులేనంత చేసినట్లుగా కనిపించుచున్నది మా కట్టి అధికారము లేదు." అనిరి. ఇందునుగురించి న్యాయమూర్తి గారు ఆజే భారతదేశరక్షణ నియమావళిలోని ౨౬వనియమము ప్రకారము నిర్బంధించబడిన పండిత బాజీనాథ్ గారి విషయములో కూడ ఇట్టి విజ్ఞప్తి అలహాబాదు హైకోర్టు కిచ్చే చేయబడి నప్పుడు తానుబాజీనాథ్ గారి విషయమై తన మనస్సుకు కష్టమైనదని చెప్పుచు తనకు, అట్లు చెప్పినప్పుడు ఆ బాజీనాథ్ గారిని వదలిపెట్టి తన మనస్సుకు కలిగిన ఖేదము తొలగించవలసినదని, తాని తమధ్యవిచారణగా ఆయనను వదలలేదని తనకు తెలిసెననియు, తాను ఈ విషయములో భారతదేశరక్షణ నియమాలను చదివి చూడగా తనకధికారము లేదని తనకు తెలిసెనని చెప్పిరి. బాజీనాథ్ గారు ౫గాలో నిరువది ౫, ౬వకీలు అల్లరులకు సంబంధించిన అనేక అభియోగములలో నిందితులకు తరఫున న్యాయవాదిగా నుండుట వల్ల పోలీసులు ఆయనను ఖైదులోనుంచుట ఉత్తమమని తలచినట్లుగా తనకు తోచినదనియు, అదినిజము కావచ్చును లేక పొరపాటు కావచ్చునని న్యాయమూర్తి గారు చెప్పిరి మరియు ఆ బాజీనాథ్ గారి కేసును తెలుపుకొనిన సంగతులలో ఆయన వకీళ్ళ నాయకులలో నొకరనియు తెలుపబడెననియు, తాను ఎసోసియేట్ సి. ఐ. ఆగ్రాజిల్లాజడ్జి గారికి వారిని విచారించగా బాజీనాథ్ గారు అక్కడి వకీళ్ళ నాయకులలో నొకరనియు ఆయన చాలా జబ్బుగా నుండెననియు రేపో మాపో మరణించవచ్చునని తెలిసెననియు కూడ — న్యాయమూర్తి గారు చెప్పిరి.

శ్రీ. శే. శకుంతలమ్మగారి శోకసభ

దక్కన్ మానవసమితి యాజమాన్యమున

దిని—౬ ఫిబ్రవరి ఆదివారము సాయంత్రము ౩౪౦ టలకు సికింద్రాబాదు మార్కెటువీధిలో జం షన్ హాలునందు కీ. శే. శకుంతలమ్మ గారి యకాల మరణమునకై తమ సంతాపమును వెల్లడింప సికింద్రాబాదు హైద్రాబాదు పౌరమహాజనసభ శ్రీ శ్రీ న్యాయమూర్తులగు ఆర్. ఎస్. నాయక్ బారట్లా గారి అధ్యక్షతన సమావేశమయ్యెను.

శ్రీమాన్ రంగాచారి, యం. ఏ. యల్ యల్. బి శ్రీమాన్ టి. నరసింహాచారి బి ఏ బియల్. శ్రీయుత బాజీకృష్ణారావు. బిఏ బియల్. శ్రీయుత ఏ. వి దత్తాత్రేయశర్మ. శ్రీయుత పోలం వీరయ్య శ్రీయుత బి ఎన్ వెంకట్రావు శ్రీయుత పాలమూరిశ్వరి గారలు శ్రీమతి. గూర్చి ఆమె గావించిన యుత్తమకృషి గూర్చి మాటాడి యాదిగుత తీర్మానములకై గ్రీవముగా నామోదించిరి (స్త్రీ) విద్యాభివృద్ధికై నిరంతర పరిశ్రమ మొనర్చి బాలికల లలితకళాభివృద్ధికి కృషి సల్పి పరోపకారిణి పాఠశాలకు గౌరవ పర్యవేక్షకురాలై తనజీవితమే టు సేవంగి తురాలైన శ్రీమతి శకుంతలమ్మ గారి యకాలమరణమునకు యీసమావేశ మైన సికింద్రాబాదు హైద్రాబాదు పౌరులు మిగుల చింతించి యామె యాత్మకు శాంతి నొసంగ దైవమును ప్రార్థించుచు వారికుటుంబమునకు తమ సానుభూతి నొసంగించుకొనుచు తీర్మానించుచున్నారు

అధ్యక్షులవారి సభ్యులెల్లరు లేచి తీర్మానము నంగీకరించిరి. ఉపసంహారమునందు అధ్యక్షులు కీర్తి శేషురాలినిగూర్చి చెప్పుచు ఇంటపట్టున తల్లిదండ్రులకు ఉగురు పిల్లలను పెంచి సేవించుచు పాఠశాలయందలి అంటుపిల్లల బాధ్యతవహించి పరిశ్రమచేసిన యీమె త్యాగమును బాలికలచే పాఠశాలయార్థికస్థితిని బాగొనరింప నాటకముల వేయించి ప్రేక్షకుల మానసమును ఉల్లాసముగ రంజింపజేసిన యీమె శక్తిసామర్థ్యములను సర్వము నువర్ణించి యీమె యాత్మశాంతికై మనము ప్రార్థించి ప్రయోజనము లేదనియు నామె పేరనొక నిధి నేర్పరుప సికింద్రాబాదు హైద్రాబాదు పౌరుల బాధ్యతయై యున్నదనియు తీవితాము అనేక చూపుమావా యులు విరాళమిచ్చుచున్నారనిరి. తరువాత శ్రీయుత శ్యామరావు గారు పాఠశాలను గూర్చి మాటాడుచు తదభివృద్ధికై పౌరుల సహాయ్యమును పేక్షించిరి. తమ పరసభ ముగింపబడెను

రెడ్డిహాస్టల్ రజతోత్సవం

మరొక భూరివిరాళము

ఆలంపూరుతాలూకా పుల్లూరుగ్రామ ప్రముఖులగు శ్రీయుత చల్లా వెంకటరామారెడ్డిగారిని రెడ్డిహాస్టలు మానేజరుగారగు మ. రా. శ్రీ. గద్దం పల్లి రామకృష్ణారెడ్డిగారు ఆప్రాంతానికివెళ్లి యుండిన సందర్భములో విచారించగా పై శ్రీ. చల్లా వెంకట రామారెడ్డిగారు రూ. ౧౧౧౬ వేయినూట పదార్లు కల్దారు విరాళము గ్రహించినందుకు వారికి ఆహ్వానసంఘమువారు తమ గాఢమగు కృతజ్ఞతను తెలుపుకొనుచున్నారు.

పంపు ఉచితము

ఒక సన్యాసి కొన్ని చిట్కాలిచ్చినాడట, అవి చలిజ్వరాలను, ఉబ్బసమునకు, వాతజ్వరాలకు బాలా బాగా పనిచేయునట, మందు అందరికీ ఉచితంగానే పంపబడును. టపాఖర్చులిచ్చేచో పంపుతారు కావలసినవారు ఈ క్రిందివారికి వ్రాసేది. శంభుశంభుగారు ప్లీడర్, జైపూర్ నగరం.

ఉల్లిగడ్డల నిషేధం

హైద్రాబాదు ప్రభుత్వంవారు హైద్రాబాదు రాష్ట్రంనుండి బయటిప్రాంతాలకు ఉల్లిగడ్డను ఎగుమతి కాకుండా నిషేధించిరట, పాలిచ్చే పశువులను, కొడెదూడలను, ఒలి గొడ్లను చంపగూడదని శాసించనున్నారట వ్యవసాయకులకు ఎరువులకు గాను తెరువనిగపిండిని, ఎరువులను కంట్రోలు ధరలకు అమ్మించనున్నారట ఇవన్నియు కానున్నవని ఏ. పి. వార్తావారు పత్రికలకు వార్తనిచ్చినారు

గురుకట్నం!

ఈ నాగేరు యిలాకాలో పుప్పల బ॥ ౧౧ తుక్ర వారం రాత్రిపోతిరెడ్డిపల్లె గ్రామములో చిష్టేః గ్రామస్థుడైన ఒక గురువు, అనగా మురుషద్, కొక్కి వీసుగొండ అక్కప్పగారి కార్యదర్శిత్వములో కాపు, తెలగ, ఆటకర్, బోయ మొదలగు వారికి శిష్యులుగా చేయుచున్నారు శిష్యుడు నాలో రోజు రిలతో ముందుగా బిక వినతిపత్రము - రుగ్ం కట్నముతో ప్రాసియివ్వవలయుననియు - అతని మతముస్వీకారము కని, అందరితో కలసి అన్నము తినవలెననియు, మరియు గ్నబస్తి సగము గురుపునకు ప్రామిసరీనోటు వ్రాసియివ్వవలయునని వాడుక యున్నది. దానికి కుబద్ధముగా వరించిన ప్రామిసరి నోటులో దావా చేసిన అస్తి తీసు కంటుననియుమము ఏర్పాటు చేసుకొన్నాడు యితనిశిష్యులు కావడానికి కారణమేమనగా తాత్కాలిక రోగము అనుబాగు చేయు మహత్వము న్నదని అనుచున్నారు. కొద్దిరోజులు పోగానే దబ్బిజరోగము యధావిధిగా నేయుండును. యీ కార్యమునకు మొదటిసారిసము చేయువాడు, ఏనుగొండ ఒక్కప్ప వ॥ బుగప్పైన చెప్పినరీతిగా జాంచల కొందరు మోసములో చిక్కుకొని ద॥ ఖాస్తులను ప్రామిసరీ నోటును వ్రాయించియిచ్చి చిక్కెంగుకు వుశిష్యులగుచున్నార. ఈరీతిగా అందరినీ మతాంతరుల చేయుచున్నాడు.

ఎప్రియల్ నెలలో యం యస్. యం రైల్వే ప్రభుత్వము వారిదగును

యం. యస్. యం రైల్వేలో ఇండియా ప్రభుత్వం కాంట్రాక్టులు ఇచ్చుపుచ్చుకోవు మార్చి నెలలో పూర్తి గానియ్యడు అప్పుడు ఏప్రిలు నుండి ప్రభుత్వమే నడుపును. ఇప్పుడు అందులో పనిచేస్తున్న ఉద్యోగుల [illegible] యథాప్రకారముగా ఉంచెదరు:

సవరణ

గతసంచికలో. "ఆంధ్రభిక్షువుల విడుదల ప్రదానను" ను శీర్షిక క్రింద మొదటికాలములో (౬) వ లైనులో "గనగు" కు బదులు "తెనుగు" అనియు, (౩)వ లైనులో "గాదని"కి బదులు "గాదగి" యని యు పాఠకులు చదువుకొందురు గాక.

ఒకవిలేఖరి.

రామాయణ విశేషములు

కర్త: సురవరము ప్రతాపరెడ్డిగారు

౧౦౦ ప్రతులు మాత్రమేకలవు.

ఇందు శ్రీ రెడ్డిగారు రామాయణకాలమునాటి ఆనవరతాచారము తెలిపి వాల్మీకి భూగోళము రామాయణకాలపు సాంఘికస్థితి, మున్నగునవాల్మీకి కాలది విషయములు సూక్ష్మముగాపరిశోధించి చాలా ఆశ్చర్యవిషయాలను కల్పించినారు ప్రతిగ్రంథాలను తెప్పించుకోనవలెను. ఒకరిద్దరుబుద్ధిమంతులు వీ. పీ. వాపసు చేసినందున ఇకవీ పీ పంపుట లేదు. ఆఫీసులో తీసికొన్న ప్రతిగ్రంథమునకు ౧—౮—౦ టపాలో కోరినవారుముందుగా ౨ రూ॥ మనిఆర్డరు చేసిన పంపుదుము లేకున్న పంపుట లేదు.

గోలకొండ పత్రికాలయము

Printed and Published by G. Ramakrishna Reddy at the Golconda Power Press, Hyderabad-Dn. Editor S. Prathap Reddy, B.A., B.L.